జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

నిజామాబాద్ మంగళవారం 22 సెప్టెంబర్ 2026 సంపుటి : 16 సంచిక : 237 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 5 వేల లంచం తీసుకుంటూ
# ఏసీబీకి చిక్కిన ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులు




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇద్దరు ఉద్యోగులు రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు సోమవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిజామాబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ లో పని చేసి రిటైర్డ్ అయినా ఉద్యోగి పెన్షన్ మంజూరు కోసం లంచం తీసుకుంటూ ఇద్దరు ఉద్యోగులు సోమవారం అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. నగరంలోని న్యాల్ కల్ చౌరస్తాలో రిటైర్డ్ ఉద్యోగిని కొడుకు వద్ద రూ.15 వేల లంచం తీసుకుంటూ కార్పొరేషన్ లోని ఎస్టాబ్లిష్ మెంట్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ పాల్దే అశోక్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కలకుంట్ల కిరణ్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సోమవారం నిజామాబాద్ ఏసీబీ ఇంచార్జి డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. సర్వీస్ బుక్ ను అడ్డం పెట్టుకుని పెన్షన్ మంజూరు కోసం డబ్బులు వసూల్ చేస్తూ బల్దియా సిబ్బంది ఏసీబీకి చిక్కడం కలకలం రేపింది. యేడాది కాలంలో మున్సిపల్ కార్పొరేషన్ పై దాడులు జరుగడం రెండవసారి. ఇద్దరిని అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు. న్యాయస్థానం వారికి రిమాండ్ విధించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి
# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి

### చేయూత పింఛన్ల పరిశీలనలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

### వెరిఫికేషన్ ప్రక్రియను పర్యవేక్షించిన ఇప్ప ఉమారాణి



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 49వ వార్డులో నిర్వహించిన చేయూత పింఛన్ల పరిశీలన (వెరిఫికేషన్) కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులోని చేయూత పింఛను లబ్ధిదారుల వివరాలను పరిశీలించి, వెరిఫికేషన్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్ల ద్వారా అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఇతర అర్హత కలిగిన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా లభిస్తోందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. పింఛను లబ్ధిదారుల వివరాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల

- మిగతా 2లో




## అటవీ ప్రాంతం నుంచి ఇసుక తరలింపు

### మూడు ట్రాక్టర్లు పట్టివేత.. కఠిన చర్యలు తప్పవన్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్

**గాంధారి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**
గాంధారి రేంజ్ పరిధిలో అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అటవీ అధికారులు సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. గాంధారి మండలం గండివేట్ గ్రామ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అటవీ ప్రాంతం నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ తెలిపారు.పట్టుబడిన ట్రాక్టర్లు అంగోత్ కాలు, నేనావత్ శ్రీను, నేనావత్ రాజేష్‌కు - మిగతా 2లో

## భారీగా అక్రమ పిడిఎస్ బియ్యం
# పట్టివేత

### సుమారు 350 క్వింటాళ్లు

### ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పి శేఖర్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని రెడ్డిపెట్ గ్రామ శివారులో ఉన్న శ్రీ భాగ్యలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం అక్రమంగా పిడిఎస్ బియ్యం సుమారు 350 క్వింటాళ్లు వరకు లారీలో తరలిస్తుండగా ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ సిబ్బంది అకస్మాత్తుగా పట్టుకోవడం జరిగింది. ఈయొక్క బియ్యం బస్తాలను సీజ్ చేసి ప్రభుత్వ గోదాంకు తరలించడం జరిగిందని ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పి శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ ఎస్సైలు శ్రీనివాస్, ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, స్థానిక ఎన్ఫోర్స్మెంట్ డిటి తిరుపతి, రామారెడ్డి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు ఎం. నరేష్, అజయ్, స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ జిపిఓ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.





## కొత్త పింఛన్ల ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

# ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

### అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలి

### ఇందిరమ్మ ఇండ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలి



**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి**
కొత్త పింఛన్ల ఎంపిక ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అధికారులను సూచించారు. అర్హులైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని నిజామాబాద్ రూరల్, మోపాల్, - మిగతా 2లో

# కొత్త పింఛన్ల ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి, ఇందల్వాయి, సిరికొండ, ధర్పల్లి మండలాల ఎంపీడీఓలతో సోమవారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త పింఛన్ల ఎంపిక, గృహనిర్మాణం, మండల పరిషత్ కార్యాలయాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. కొత్త పింఛన్లకు సంబంధించి అర్హత కలిగిన వారిని క్షేత్రస్థాయిలో గుర్తించి ఎంపిక చేయాలని ఎమ్మెల్యే సూచించారు. లబ్ధిదారుల ధృవపత్రాలు, అర్హతలకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, వెరిఫికేషన్ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా గృహనిర్మాణానికి సంబంధించి అర్హత ఉన్నప్పటికీ పొరపాటున నా3 జాబితాలో ఉన్న లబ్ధిదారులను గుర్తించి, నిబంధనల ప్రకారం నా1 జాబితాలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన పేదలకు గృహ నిర్మాణ ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల (ఎంపీడీఓ ) పరిస్థితిపైనా సమీక్షలో చర్చించారు. శిథిలావస్థలో ఉన్న కార్యాలయాలను గుర్తించి అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని, భవనాలు పూర్తిగా అనుకూలంగా లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ప్రదేశాలకు కార్యాలయాలను మార్చే అంశాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు, లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి సూచించారు.

# పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు హెచ్ పి వి వ్యాక్సిన్ అందజేత



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఒ జూనియర్ కళాశాలలో డాక్టర్ ప్రణవి గారి ఆధ్వర్యంలో 14 సంవత్సరాలు నిండిన, 15 సంవత్సరాలలోపు వయస్సు గల అర్హులైన విద్యార్థినులకు హెచ్పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణవి మాట్లాడుతూ హెచ్పివి వ్యాక్సిన్ ప్రాముఖ్యత,దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, వైరస్ సంబంధిత కొన్ని వ్యాధుల నుంచి రక్షణ కల్పించడంలో వ్యాక్సినేషన్ పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అర్హత కలిగిన వయస్సులో వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతుందని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పాఠశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం కూడా ఎంతో ముఖ్యమని, ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది సూచనలను పాటిస్తూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి.డాక్టర్ ప్రణవి.సూపర్వైజర్ నిర్మల, ఏఎన్ఎం స్వరూప,ఆశా వర్కర్ శ్వేత విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్



**రెంజల్, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ లచ్చావార్ సుహాసినినితిన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా అహర్నిశలు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.ఈ ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి, వార్డు సభ్యులు దెబ్బడ రాజు, గంగాధర్, అశోక్, సాబీత్, సాహిద్, గ్రామస్తులు రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు...

# అటవీ ప్రాంతం నుంచి ఇసుక తరలింపు

-మొదటిపేజీ తరువాయి

చెందినవిగా గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. అటవీ ప్రాంతం నుంచి ఇసుక, కలప తదితర అటవీ సంపదను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రేంజ్ ఆఫీసర్ హెచ్చరించారు. అటవీ సంపదను కాపాడేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ దాడుల్లో శిక్షణ అధికారులు ప్రతిభ, చిరంజీవి, బీట్ అధికారులు పర్వీన్ వేగం, ప్రకాష్‌తో పాటు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు షూలు బ్యాగులు పంపిణీ



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఒ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టై,బెల్టు,షూస్,బ్యాగులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో సమానత్వ భావన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు విద్యార్థులందరూ ఒకే విధమైన పాఠశాల దుస్తులతో విద్యాసంస్థకు హాజరయ్యేలా చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మల్లెల సాయిచరణ్,ఉపసర్పంచ్ శోభన్, గ్రామ శాఖ అధ్యక్షులుదేగం సాయన్న,ఐకేపీ సీసీ సత్యానంద్, పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టై,బెల్టు,షూస్,బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల సాయిచరణ్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి పాఠశాల వాతావరణం ఎంతో ముఖ్యమన్నారు.ఏకరూప దుస్తులు విద్యార్థుల్లో భేదభావాలను తొలగించి,అందరూ సమానమే అనే భావనను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఒ కళాశాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ శోభన్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పాఠశాల విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.ఏకరూప దుస్తులు, టై, బెల్టు, షూస్, బ్యాగుల పంపిణీ ద్వారా విద్యార్థుల్లో పాఠశాల పట్ల మరింత ఆసక్తి, బాధ్యతా భావం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ క్రమశిక్షణ, సమయపాలన, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామ శాఖ అధ్యక్షులు దేగం సాయన్న మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవిష్యత్తుకు ప్రతినిధులని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణ,మంచి నడవడి, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న వివిధ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజల తరఫున అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఏకరూప దుస్తులు విద్యార్థుల్లో సమానత్వ భావనను పెంపొందించడంతో పాటు పాఠశాల పట్ల గౌరవాన్ని, క్రమశిక్షణను పెంచుతాయని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ పరిశుభ్రమైన ఏకరూప దుస్తులతో,టై, బెల్టు, షూస్ ధరించి, బ్యాగుతో పాఠశాలకు హాజరై పాఠశాల నియమ నిబంధనలను పాటించాలని ప్రిన్సిపాల్ సూచించారు.విద్యార్థులు కేవలం పాఠ్యాంశాల్లోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత వంటి అన్ని రంగాల్లో ప్రతిభను కనబరచాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యా వనరులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పాఠశాలతో సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు కొత్త ఏకరూప దుస్తులు, టై, బెల్టు, షూస్, బ్యాగులను అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు క్రమశిక్షణతో, ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ విద్యాశాఖ మంత్రికి పాఠశాల తరఫున హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల సాయిచరణ్, ఉపసర్పంచ్ శోభన్, గ్రామ శాఖ అధ్యక్షులు దేగం సాయన్న, ఐకేపీ సీసీ సత్యానంద్, పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు విస్తరించాలి

**ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**

**అవసరమైన ప్రాంతాల్లో కొత్త బ్యాంకుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**



**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ప్రజలకు బ్యాంకింగ్ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా అవసరమైన ప్రాంతాల్లో బ్యాంకుల ఏర్పాటు, బ్యాంకింగ్ సేవల విస్తరణపై దృష్టి సారించాలని సూచించారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ కే. రాజుతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న బ్యాంకింగ్ సేవలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మరిన్ని బ్యాంకింగ్ సేవలు అవసరమైన ప్రాంతాలపై ఎమ్మెల్యే చర్చించారు. నియోజకవర్గంలోని గ్రామాలు, మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి బ్యాంకుల ఏర్పాటు అవసరమున్న ప్రాంతాలను గుర్తించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల అవసరాలు, గ్రామాల జనాభా, వ్యాపార కార్యకలాపాలు, బ్యాంకింగ్ సేవల కోసం ప్రజలు ప్రయాణిస్తున్న దూరం తదితర అంశాలను పరిశీలించి అవసరమైన చోట బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటే ప్రజలు చిన్నచిన్న ఆర్థిక లావాదేవీలు, ప్రభుత్వ పథకాల ద్వారా అందే ప్రయోజనాలు, రుణాలు, పొదుపు తదితర బ్యాంకింగ్ అవసరాల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, వృద్ధులు, చిన్న వ్యాపారులు, గ్రామీణ ప్రజలకు స్థానికంగానే బ్యాంకింగ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన ప్రాంతాలను గుర్తించి సంబంధిత బ్యాంకుల ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ కొత్త బ్యాంకుల ఏర్పాటు లేదా ప్రత్యామ్నాయ బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు.

# కేజీ విపి హాస్టల్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు

వర్షాకాలంలో విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి: వైద్యులు



**ఇందల్వాయి:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీ విపి ) హాస్టల్‌లో విద్యార్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వర్షాకాలంలో విషజ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ప్రబలే అవకాశం ఉండటంతో ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఈ హెల్త్ చెకప్ నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. డాక్టర్ సుశాంత్, డాక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థులకు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా అనే విషయాన్ని తెలుసుకుని, అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం నెలలో రెండుసార్లు హెల్త్ చెకప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సమాధానం. సూపర్వైజర్.మేరీ, ఏఎన్ఎం నిర్మల రాణి, సెకండ్ ఏఎన్ఎం భానుప్రియ, ఆశా వర్కర్లు జ్యోతి, ప్రియాంక తదితరులు పాల్గొని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 21** ఇందల్వాయి బస్ స్టాండ్ సమీపంలో తేదీ 18-09-2026 న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. పక్కన ఉన్న వ్యక్తులు అతనిని గమనించి పోలీసులకు సమాచారం అందించగా, వెంటనే పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి, నిజామాబాద్‌కు తరలించారు. అక్కడి వైద్యులు అతనిని పరిశీలించి, అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి వయస్సు సుమారు 45 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండవచ్చును. మృతుడు సిమెంట్ రంగు షర్టు మరియు నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. వ్యక్తి యొక్క వాలకం మరియు దుస్తులను బట్టి కూలీ పని చేసుకునే వ్యక్తిగా కనిపిస్తున్నాడు. అతని జేబులను తనిఖీ చేయగా, అతని గుర్తింపుకు సంబంధించిన ఎటువంటి ఆధారాలు లభించలేదు.సదరు గుర్తుతెలియని వ్యక్తి గురించి ఏమైనా సమాచారం తెలిసిన వారు లేదా అతని ఆచూకీ/గుర్తింపు తెలిసిన వారు వెంటనే ఇందల్వాయి పోలీస్ స్టేషన్, సంప్రదించగలరు.

# శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం.



**రెంజల్,సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో సోమవారం రోజున శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండప మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని అదేవిధంగా ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఒక రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని తెలియజేసారు. అనంతరం ఓబీసీ సెల్ మండల అధ్యక్షున్ని మండప నిర్వహకులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ఓబీసీసెల్ అధ్యక్షులు లచ్చావార్ నితిన్,వార్డు మెంబెర్స్ దెబ్బడ రాజు, అశోక్, గంగాధర్, గ్రామస్తులు బోద్దోళ్ల సాయిలు,జాడి సాయిలు,ప్రేమ్ కుమార్,గోపి కృష్ణ,మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ ప్రజావాణిలో 10 ఫిర్యాదులు : ఎంపీడీవో రఫీ అహ్మద్



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజల నుంచి 10 ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో రఫీ అహ్మద్ తెలిపారు ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖ 8, పోలీస్ శాఖ 1, డిటీడీఓ నిజామాబాద్ 1, ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన అన్ని శాఖల అధికారులకు సంబంధిత ప్రజా సమస్యలపై అధికారులు పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపీడీవో రఫీ అహ్మద్ తెలిపారు

# ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో తాగి వాహనాలు నడిపిన ఒకరికి జైలు శిక్ష




ఇందల్వాయి మండల కేంద్రంలోని పార్టీ తండా గ్రామపంచాయతీ పరిధిలోని లావుడ్య రమేష్ తండ్రి బలరాం, వయస్సు:45 సంవత్సరాలు, గత వారం రోజుల క్రితం డ్రింక్ అండ్ డ్రైవ్ లో పార్టీ తండా గ్రామ నికి చెందిన లౌడియా రమేష్ ఈరోజు కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ( స్పెషల్ ఎక్సైజ్ కోర్ట్ ) న్యాయమూర్తి బాలరాజు నిజామాబాద్ గారు 2 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది. తాగి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరం కావున తాగి వాహనాలు నడపకండి.
బి.సుమలత

# జెండా గుడిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** నగరంలోని జెండా బాలాజీ ఆలయాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితికి ముందు ఇందూరులో జెండా ఉత్సవాలు నిర్వహించడం సాంప్రదాయ మన్నారు. ఎన్నో ఏళ్లుగా తాను జెండా జాతరలో పాల్గొంటున్నానని గుర్తు చేసుకున్నారు. జెండాను నగర పురవీధుల్లో శోభాయాత్రగా ఊరేగింపు తీయడం, బాలాజీ ఆలయంలో వారం రోజుల పాటు పూజించడం ఆనవాయితీ అన్నారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, నాయకులు మారావార్ కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముప్కాల్ మండలంలో ప్రజావాణికి 6 దరఖాస్తులు



**ముప్కాల్, ప్రజాజోతి సెప్టెంబర్ 21** ముప్కాల్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 6 దరఖాస్తులు అందినట్లు నోడల్ అధికారి, ముప్కాల్ ఎంపీడీవో తెలిపారు.ప్రజల నుంచి అందిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించి 2 దరఖాస్తులు, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఎంవోపీ ద్వారా 2 దరఖాస్తులు, హౌసింగ్ శాఖకు సంబంధించి ఏఈకి 2 దరఖాస్తులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

# రెంజర్ల ఉన్నత పాఠశాలలో ఏక్ పేడ్ మాకే నామ్



**ముప్కాల్, ప్రజాజోతి సెప్టెంబర్ 21** ముప్కాల్ మండలం రెంజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పర్యావరణ విద్యా కార్యక్రమం, ఎకో క్లబ్ కార్యక్రమాల్లో భాగంగా 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి విద్యార్థి తన తల్లి పేరు మీద ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకునేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే. రవి కుమార్ ఆధ్వర్యంలో 8వ, 9వ తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి, వారి చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో పది మొక్కలను నాటించారు. మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జే. రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు, గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించేందుకు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవి, మోహన్, మురళి, దేవసహాయం, శ్రీనివాస్, గోపి, గంగాధర్, ప్రసాద్, సుద్ధపల్లి మల్లేష్, అనుపమ మేడం తదితరులు పాల్గొన్నారు.

# ఇందల్వాయిలో ప్రజావాణికి 8 ఫిర్యాదులు

**ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఎంతో ఉపయోగకరం: ఎంపీడీవో అనంతరావు**




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 21** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఫిర్యాదులను సమర్పించారు. ప్రజావాణిలో మొత్తం 8 ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో అనంతరావు తెలిపారు. వీటిలో 6 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, ఒకటి ఆర్అండ్‌బీ శాఖకు, మరో ఫిర్యాదు గ్రామ పంచాయతీకి సంబంధించినది అని ఆయన వివరించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని ఎంపీడీవో అనంతరావు తెలిపారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.

# ప్రజావాణికి ఒకే ఒక్క ఫిర్యాదు

**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదిక--ఎంపీడీవో వెంకటేశ్వర్లు**



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల, సెప్టెంబర్ 21:** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఒకే ఒక ఫిర్యాదు అందినట్లు ఎండిఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి మండలంలోని 13 శాఖలకు చెందిన అధికారులు హాజరైనట్లు ఆయన వెల్లడించారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని ఎండిఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# పలు వినాయక మండపాలను సందర్శించిన మానాల మోహన్ రెడ్డి





**ప్రజాజ్యోతి,బాల్కొండ, సెప్టెంబర్ 21:** బాల్కొండ మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి సందర్శించారు. ఇత్వర్‌పేట్, జలాల్‌పూర్, కిసాన్‌నగర్, బాల్కొండ గ్రామాల్లోని వివిధ వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇత్వర్‌పేట్, జలాల్‌పూర్ గ్రామాల్లోని అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలతో పాటు కిసాన్‌నగర్ శివాలయం యూత్ ఆధ్వర్యంలోని మండపాన్ని ఆయన సందర్శించారు. బాల్కొండలో ఏబీ యూత్, హిందూస్ పవర్ యూత్, మౌంటైన్ పవర్ యూత్, రైజర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, రైతులందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, నిమజ్జనం సమయంలో నిర్వాహకులు, భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, వెంకటేష్ గౌడ్, సర్పంచులు మోహన్ రెడ్డి, సంతోష్, ప్రవీణ్ గౌడ్, కిషన్, గంగాధర్, సంజీవ్, వాజిద్, రవి, తౌడు గంగాధర్, శ్రీను, కపిల్, నగేష్, యూసిఫ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ప్రజావాణికి 31 ఫిర్యాదులు




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 31 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్వీకరించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు.

# గణేష్ శోభయాత్రకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

**శోభయాత్రలో 1300 మంది సిబ్బందితో భారీ ఏర్పాట్లు**
**దారి పొడవున పటిష్టమైన నిఘా వ్యవస్థ,**
**డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ . . . 200 సి.సి కెమెరాలతో ఏర్పాట్లు**
**పోలీసు కమిషనర్ సాయిచైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** గణేష్ నిమజ్జనోత్సవ శోభయాత్ర శాంతియుతంగా సజావుగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, అన్ని డివిజన్ పరిధిలలో ప్రధాన నిమజ్జన మార్గాల్లో దాదాపు 1300 మందికి పైగా పోలీస్ సిబ్బందిని నియమించామని, సి.సి కెమెరాల ద్వారా నిఘా డ్రోన్ కెమెరాలలతో పర్యవేక్షణ చేపట్టామని పోలీసు కమిషనర్ సాయిచైతన్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లలోని అన్ని గణేష్ నిమజ్జనోత్సం శోభయాత్ర సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాట్లు పోలీస్ సిబ్బందితో పాటు ఎక్సైజ్ శాఖ, ఫారెస్టు శాఖ, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ మొదలగు వారితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శోభయాత్రలో సందర్భంగా పలు సూచనలు చేశారు. నిమజ్జన ఊరేగింపులో శాంతియుతంగా పాల్గొనాలని,అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ట్రాఫిక్ నియమాలు అందరూ పాటించాలని, ఆడియో సిస్టమ్స్ నిర్ణీత స్థాయిలో ఉపయోగించాలని,డి.జేలు పూర్తిగా నిషేదమని, ఎటువంటి " రూమర్స్ " ( పుకార్ల) ను నమ్మరాదని, మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం తప్పు వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని, అత్యవసర సమయంలో 112 డయల్, పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 87126-59700 సంప్రదించాలన్నారు. ప్రజలందరూ ఈ గణేష్ శోభయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీపీ తెలియజేశారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్యంలో కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహానికి నివాళ్ళు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** నగరంలోని వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ మహనీయుల పార్కులో గల కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు కార్య దీక్షా పరుడు గొప్ప ఉద్యమ నేత బిసి ముద్దుబిడ్డ అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కొరకు చేసిన త్యాగాలను మరువలేనివన్నారు. ఒక శాసనసభ్యుడిగా, శాసనసభ ఉపనేతగా, మంత్రిగా, ఈ రాష్ట్రానికి ఎన్నో సేవలందించి తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి, తెలంగాణ వచ్చిన తర్వాతనే పదవులు తీసుకుంటానని శపథం చేసిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తొంభై ఏళ్ల వయసులో కూడా విశ్రాంతి తీసుకోకుండా బస్సు యాత్ర చేసి యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలంగాణ ఉద్యమ పాఠాలు నేర్పిన గొప్ప నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఆనాడు స్వాతంత్రోద్యమంలో కానీ తెలంగాణ తొలి ఉద్యమంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాలు పంచుకుని ముందు వరుసలో ఉండి ఉద్యమాన్ని నడిపిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ అని అన్నారు. తన ఇంటిని తెలంగాణ ఉద్యమాలకు పుట్టినిల్లుగా మార్చి ఎందరికో వేదికగా తన ఇంటిని మార్చిన గొప్ప మార్గదర్శి కొండాలక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు, దర్శనం దేవేందర్, కొట్టూర్ చంద్రకాంత్, బగ్గలి అజయ్, సాయి బసవ, కోదూరు స్వామి, గంగాధర్, అంకం రావు, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జయ లాహుజీ లాడల బల్ గణేష్ మండలి వద్ద మహా అన్నదానం

**అందరూ కలిసి కట్టుగా నిర్వహించిన భక్తిశ్రద్ధల సేవా కార్యక్రమం**





**మద్నూర్ 21 సెప్టెంబర్ ( ప్రజాజ్యోతి )** తడి హిప్పర్గా గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్యవాలను పురస్వరించకుని జయ లాహుజీ లాడల బాల గణేష్ మండలి ఆధ్యర్యంలో భక్తిశ్రద్ధలతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ మండలి సభ్యులు, భక్తులు, గ్రామస్థులు అందరూ కలిసి కట్టుగా పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అగంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో భాగస్వాములై భక్తులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్వంగా గణేష్ మండలి సభ్యులు మూట్టూలకు గణేష్ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా ఐక్యత, సోదరభావం, సేవా స్ఫూరికి ప్రతీకగా నిలవాలని అన్నాదు. గ్రామస్థులందరి సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషింగా ఉందన్నారు. మహా అన్నదాన కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అండరూ కలిసి కట్టుగా పాల్గొని కార్యక్రమాన్ని భక్తమయ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. వెరిఫికేషన్ సందర్భంగా లబ్ధిదారుల నుంచి అవసరమైన వివరాలను సక్రమంగా సేకరించి, అర్హత ఉన్న వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పింఛన్ల పరిశీలన ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా కొనసాగాలని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఏవైనా సమస్యలు లేదా సందేహాలు ఉంటే వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరే విధంగా క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ హన్మాంతారావు, కౌన్సిలర్లు షేరు, ఆన్వార్, నాయకులు అశ్రర్, నాగరాజు, శ్రీనివాస్, చేయూత పింఛను లబ్ధిదారులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడిలో ఘనంగా అన్న ప్రసాద వితరణ



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ప్రసాదంగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామంలో వినాయకుని ప్రతిష్టాపన కార్యక్రమాన్ని యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాలుగా నిరంతరంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని చాటుతున్నామని పేర్కొన్నారు. అన్న ప్రసాద వితరణ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యువసేన యూత్ సభ్యులు ఏర్పాట్లు చేశారు. భక్తులు క్రమపద్ధతిలో అన్న ప్రసాదాన్ని స్వీకరించేలా నిర్వాహకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో కార్యక్రమ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఈ సందర్భంగా యువసేన యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, గత 17 సంవత్సరాలుగా గ్రామంలో వినాయకుని ప్రతిష్టాపనతో పాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు అన్న ప్రసాదం అందించడం తమకు ఎంతో సంతృప్తినిచ్చే విషయమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో యువసేన యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘ భవనానికి భూమి పూజ



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని కన్నాపూర్ గ్రామంలో మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ గొల్ల మహేష్ భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు ఆర్థిక స్వలంబన కొరకు అదేవిధంగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం మహిళా భవనాలను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యశ్వంత్ రావు, వార్డ్ సభ్యులు కుసంగి విజయ, సింగ దాసరి లావణ్య, దేమే రవళి, సెక్రెటరీ కల్పన, పిఆర్ఏ సురేష్, మరియు మహిళా సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**తెలంగాణ ఉద్యమానికి బాపూజీ సేవలుచిరస్మరణీయం**

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్**





**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాపూజీ సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన ఎమ్మెల్యే పదవితో పాటు మంత్రి పదవికి సైతం రాజీనామా చేసిన తొలి ప్రజా ప్రతినిధుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖుడని పేర్కొన్నారు. పదవుల కంటే ప్రజల ఆకాంక్షలకే ప్రాధాన్యతనిచ్చి తన రాజకీయ జీవితంలో ఎన్నో త్యాగాలు చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉన్నప్పటికీ పదవుల కోసం కాకుండా ప్రజల కోసం, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. బాపూజీ కేవలం ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా సామాజిక ఉద్యమకారుడిగా, బడుగు బలహీన వర్గాలకు మార్గదర్శిగా సేవలందించారని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం కోసం ఆయన చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని మున్సిపల్ చైర్‌పర్సన్ పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. యువత బాపూజీ జీవిత చరిత్ర, ఉద్యమ ప్రస్థానం, ప్రజల కోసం ఆయన చేసిన సేవలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు సబ్బని కృష్ణ హరి, ప్రధాన కార్యదర్శి గుర్రపు నరసింహస్వామి, బీసీ సంఘం అధ్యక్షులు సాప శివరాములు, నీల నాగరాజు, ఆమర్, కోశాధికారి అల్వాల గోపాల్, గౌరవాధ్యక్షులు బొమ్మరి రాజయ్య, ఉపాధ్యక్షులు పడిగే శ్రీనివాస్, పోచమ్మల శ్రీనివాస్, ప్రశాంత్, అరుణ్, నితిన్, నితీష్, మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని పలువురు పేర్కొన్నారు.

# వినాయక నిమజ్జన శోభయాత్రకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్**





**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న వినాయక నిమజ్జన శోభయాత్రను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. నిమజ్జన శోభయాత్ర జరిగే మార్గాల్లో పర్యటించి మున్సిపల్, పోలీస్, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. వినాయక నిమజ్జన శోభయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చైర్‌పర్సన్ అధికారులకు సూచించారు. శోభయాత్ర జరిగే ప్రధాన రహదారులు, వీధుల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రహదారులపై చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా శోభయాత్ర మార్గంలో వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట అదనపు లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా తగినన్ని తాగునీటి సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని, నిమజ్జన ప్రాంతాల్లో కూడా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శోభయాత్ర సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖతో మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. నిమజ్జన శోభయాత్ర సజావుగా జరిగేలా పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్ సూచించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను శోభయాత్రకు ముందే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శోభయాత్ర మార్గంలో విద్యుత్ వైర్లు, స్తంభాలు, ఇతర సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అలాగే నిమజ్జన కార్యక్రమం జరిగే ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, శోభయాత్ర అనంతరం కూడా రహదారులు, నిమజ్జన ప్రాంతాలను వెంటనే శుభ్రం చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే నిమజ్జన శోభయాత్ర ప్రశాంతంగా జరిగేలా చూడవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మధుసూదన్, సీఐ నరహరి, ఎస్ఐలు, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, డీఈ హన్మాంతరావు, ఏఈ వేణు ప్రసాద్, టీపీఓ వినీత్, కౌన్సిలర్లు షేరు, ఆన్వార్, చిట్టిబాబు, లక్ష్మీనారాయణ, విద్యుత్ శాఖ డీఈ నందకుమార్, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది, నాయకులు నాగరాజు, అశ్రర్‌తో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి )** తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణంలోని బీసీ జూనియర్, డిగ్రీ కళాశాల బాలుర వసతి గృహంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగం, పోరాటం మరియు ప్రజాసేవను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగమయ్య, అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్ల సురేందర్, ఎల్లారెడ్డి అసెంబ్లీ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు మర్లు సాయిబాబు, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మెగావాత్ కనిరాం, విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్ష కుమార్కు జన్మదిన శుభాకాంక్షలు



**మద్నూర్ సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి )** చైనపూర్ నుంచి ఆదివారం జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఆదర్ష కుమార్కు ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక యాజమాన్యం తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్ష కుమార్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆకాంక్షించారు. నిండు నూరేళ్లు జీవించాలని జీవితంలో చేపట్టే ప్రతి కార్యక్రమంలో విజయాలు సాధిస్తూ, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆత్మీయుల మధ్య ఆనందంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆదర్ష కుమార్కు ఈ జన్మదినం జీవితంలో మరపురాని మధుర జ్ఞాపకంగా నిలవాలని, రాబోయే రోజుల్లో ఆయనకు సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం కలగాలని ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక యాజమాన్యం తెలుపుతున్నారు.

# ప్రజావాణి కార్యక్ర 3 ఫిర్యాదులు స్వీకరణ



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి కార్యాలయంలో సోమవారం డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 03 ఫిర్యాదుల దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ఆర్డీఓ ప్రభాకర్ అన్నారు. ఇందులో పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించినవి 01, రెవెన్యూ శాఖకు సంబంధించినవి 01, మున్సిపల్ శాఖకు సంబంధించినవి 01 దరఖాస్తులు ఉన్నాయి. స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినట్లు ఆర్డీఓ ప్రభాకర్ తెలిపారు.

# రాఘవాపూర్ లో ఘనంగా కుంకుమ పూజ



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం రాఘవాపూర్ గ్రామంలో రాఘవపూర్ రాయల్స్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గత ఎనిమిది రోజులుగా ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలతో కొలువుదీరిన గణనాథుడికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి, కుంకుమను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో తరలిరావడంతో మండపం భక్తులతో సందడిగా మారింది. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మహిళలు ప్రార్థించారు. గత ఎనిమిది రోజులుగా రాఘవాపూర్ గ్రామంలో వినాయకుడికి వివిధ రకాల పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని రాఘవపూర్ రాయల్స్ యూత్ సభ్యులు సమన్వయంతో నిర్వహించారు. గ్రామ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజను విజయవంతం చేయడంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనగా, గణనాథుడి నామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి.

# గణేష్ నిమజ్జనాల్లో డీజేలకు అనుమతి లేదు

**నిబంధనలు ఉల్లంఘిస్తే డీజేలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం**

**సాంప్రదాయ వాయిద్యాలతోనే నిమజ్జనాలు నిర్వహించాలి**

**డీజే నిర్వాహకులతో సమావేశంలో జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర**




**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** రాబోయే గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా కామారెడ్డి జిల్లాలో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని డీజే నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎస్పీ, గణేష్ నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని ప్రజలందరినీ తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని, ప్రతి ఒక్కరి భద్రత, క్షేమమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సుమారు పది లక్షల జనాభా కలిగిన కామారెడ్డి జిల్లాలో గణేష్ నిమజ్జనాల సమయంలో భారీగా ప్రజలు, భక్తులు, యువత పాల్గొంటారని, ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

డీజే సౌండ్ సిస్టమ్‌ల వల్ల కలిగే ఆరోగ్యపరమైన ఇబ్బందులు, ప్రజలకు కలిగే అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని, గౌరవనీయ సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, పోలీస్ శాఖ నిబంధనల ప్రకారం జిల్లాలో డీజేలకు పూర్తిగా అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రుల ప్రారంభం నుంచే ఈ నిబంధన అమల్లో ఉంటుందని, డీజే నిర్వాహకులు, గణేష్ ఉత్సవ కమిటీలు దీనిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

గత సంవత్సరం కామారెడ్డి పట్టణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఒక్క డీజేను కూడా వినియోగించకుండా సాంప్రదాయ డప్పులు, వాయిద్యాలు, నృత్యాలతో నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నామని ఎస్పీ గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా డీజేలకు దూరంగా ఉండి, సాంప్రదాయ వాయిద్యాలతో గణేష్ నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని గణేష్ మండళ్లకు పిలుపునిచ్చారు.

ఇటీవల వివిధ ప్రాంతాల్లో డీజే సౌండ్‌ల వినియోగం కారణంగా చోటుచేసుకున్న విషాదకర సంఘటనలు ప్రతి ఒక్కరికీ హెచ్చరికగా నిలుస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. అధిక శబ్దం వల్ల వినికిడి సమస్యలు, ఒత్తిడి, రక్తపోటు, తీవ్రమైన తలనొప్పి వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రజల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని డీజేలకు దూరంగా ఉండాలని సూచించారు. పండుగను ఆనందంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అయితే ఒకరి ఆనందం మరొకరికి ఇబ్బందిగా మారకూడదని తెలిపారు.

**అడ్వాన్స్‌లు తీసుకోవద్దు**

జిల్లాలో డీజేల వినియోగంపై నిషేధం ఉన్నందున డీజే నిర్వాహకులు గణేష్ ఉత్సవ కమిటీల నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్వాన్స్‌లు తీసుకోవద్దని ఎస్పీ ఆదేశించారు. ఇప్పటికే ఎవరైనా నిర్వాహకుల నుంచి ముందస్తుగా డబ్బులు తీసుకుని ఉంటే, ఆ మొత్తాన్ని వెంటనే సంబంధిత గణేష్ ఉత్సవ కమిటీలకు తిరిగి చెల్లించాలని స్పష్టం చేశారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

డీజేలకు అనుమతి లేదని తెలిసినప్పటికీ ఎవరైనా డీజే సౌండ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసి వినియోగిస్తే సంబంధిత గణేష్ ఉత్సవ నిర్వాహకులు, డీజే యజమానులు, ఆపరేటర్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి ఏర్పాటు చేసిన డీజే సౌండ్ సిస్టమ్‌లను సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా జిల్లా పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపడుతోందని ఎస్పీ తెలిపారు. ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, డీజే నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తి స్థాయిలో సహకరించి నిబంధనలను పాటించాలని కోరారు. సంప్రదాయ వాయిద్యాలతో, భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన వేడుకలను విజయవంతంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

# వివిధ రకాల వరి పంటలపై క్షేత్ర ప్రదర్శన

**గర్గుల్‌లో ఆత్మ ఆధ్వర్యంలో కార్యక్రమం..**

**సహజ విత్తనాల సాగును పరిశీలించిన అధికారులు**

**బ్లాక్ రైస్, కాలా బహార్, బహురూపి, మైసూర్ మల్లిక, రెడ్ రైస్ పంటల పరిశీలన**




**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** రైతులు నూతన పద్ధతులను అవలంబిస్తూ వ్యవసాయంలో వైవిధ్యాన్ని పెంపొందించుకోవాలని, వివిధ రకాల నాణ్యమైన విత్తనాలతో పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో ఆత్మ (ఏ టి ఎం ఏ) ఆధ్వర్యంలో సోమవారం సహజ విత్తనాలు, వివిధ రకాల వరి పంటలపై క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు మొగుళ్ల పాపాగౌడ్ పొలంలో నిర్వహిస్తున్న వివిధ రకాల వరి పంటల సాగును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు మొగుళ్ల పాపాగౌడ్ తన వ్యవసాయ భూమిలో సాగు చేస్తున్న బ్లాక్ రైస్, కాలా బహార్, బహురూపి, మైసూర్ మల్లిక, రెడ్ రైస్ తదితర రకాల వరి పంటలను అధికారులు సందర్శించారు. ఆయా పంటల పెరుగుదల, మొక్కల స్థితిగతులు, సాగు విధానం, విత్తనాల వినియోగం, పంటకు అవసరమైన నీటి పరిస్థితులు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతు నుంచి పంటల సాగుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**సహజ విత్తనాలపై అవగాహన**

క్షేత్ర ప్రదర్శనలో భాగంగా సహజ విత్తనాల ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కల్పించారు. విత్తనాల ఎంపిక పంట దిగుబడిలో కీలక పాత్ర పోషిస్తుందని, రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని సాగు పద్ధతులను పాటించాలని అధికారులు సూచించారు. పంటల సాగులో రైతులకు ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకువస్తే తగిన సాంకేతిక సూచనలు అందిస్తామని తెలిపారు.

**ప్రత్యామ్నాయ వరి రకాల సాగుపై దృష్టి**

ప్రస్తుతం రైతులు ఎక్కువగా సాగు చేస్తున్న సాధారణ వరి రకాలతో పాటు మార్కెట్లో ప్రత్యేక డిమాండ్ ఉన్న వివిధ రకాల వరి పంటలను సాగు చేయడం ద్వారా వ్యవసాయంలో పంటల వైవిధ్యాన్ని పెంచుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. బ్లాక్ రైస్, రెడ్ రైస్ వంటి ప్రత్యేక రకాల సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో వాటి సాగు విధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా ఇతర రైతులకు కూడా అవగాహన కల్పించవచ్చని తెలిపారు.

క్షేత్ర ప్రదర్శనల ద్వారా రైతులు పుస్తకాలు, సమావేశాల్లో తెలుసుకునే విషయాలను ప్రత్యక్షంగా పంట పొలంలో పరిశీలించే అవకాశం లభిస్తుందని అధికారులు తెలిపారు. ఒక రైతు పొలంలో వివిధ రకాల వరి పంటలను సాగు చేస్తున్న విధానాన్ని ఇతర రైతులు కూడా పరిశీలించడం ద్వారా ఆయా పంటల సాగు పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవచ్చని వివరించారు.

రైతులతో పంటల సాగుపై చర్చ

రైతు మొగుళ్ల పాపాగౌడ్ పొలంలో సాగు చేస్తున్న వివిధ రకాల వరి పంటలను పరిశీలించిన అనంతరం అధికారులు పంటల సాగుకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. విత్తనాలను ఎప్పుడు విత్తారు, పంటకు ఎలాంటి యాజమాన్య పద్ధతులు పాటిస్తున్నారు, పంట పెరుగుదల ఎలా ఉంది, సాగులో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై రైతుతో చర్చించారు. పంటల సాగులో అవసరమైన సాంకేతిక సూచనలు, మెళకువలను రైతులకు వివరించారు.

రైతులు కూడా వివిధ రకాల వరి పంటల సాగు, విత్తనాల లభ్యత, దిగుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించడం వల్ల రైతులకు కొత్త రకాల పంటలపై ప్రత్యక్ష అవగాహన కలుగుతుందని రైతులు పేర్కొన్నారు.

ఆత్మ ఆధ్వర్యంలో నిరంతర కార్యక్రమాలు

రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన పంటల సాగు, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంటల వైవిధ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఆత్మ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో కొత్త పద్ధతులను తెలుసుకోవాలని సూచించారు.

గర్గుల్ గ్రామంలో నిర్వహించిన ఈ క్షేత్ర ప్రదర్శనలో కామారెడ్డి డివిజన్ ఏడీఏ, మండల వ్యవసాయ అధికారి (ఏఓ)తో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు మొగుళ్ల పాపాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు పంట పొలాన్ని సందర్శించి వివిధ రకాల వరి పంటలను పరిశీలించి రైతుకు పలు సూచనలు చేశారు.

గర్గుల్ గ్రామంలో రైతు మొగుళ్ల పాపాగౌడ్ పొలంలో బ్లాక్ రైస్, రెడ్ రైస్ తదితర వివిధ రకాల వరి పంటలను పరిశీలిస్తున్న కామారెడ్డి డివిజన్ ఏడీఏ, మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది.

## ఇస్రోజీవాడిలో ఘనంగా కుంకుమ పూజ

**ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమం**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు..**

**ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న పూజా ప్రాంగణం**





**కామారెడ్డి టౌన్ సెప్టెంబరు 21 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని యూత్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, యూత్ సభ్యుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చనలు సమర్పిస్తూ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళలు ఒకరికొకరు కుంకుమను అందజేసుకుని మంగళకరమైన వాతావరణంలో పూజా కార్యక్రమాన్ని కొనసాగించారు. మహిళల భక్తిగీతాలు, పూజా కార్యక్రమాలతో పూజా ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. యువత ఆధ్వర్యంలో భక్తి కార్యక్రమాలతో పాటు గ్రామ ప్రజలను కలుపుకొని పలు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామంలో ఐక్యత, సోదరభావం మరింత పెంపొందుతుందని పలువురు పేర్కొన్నారు. కుంకుమ పూజ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావడంతో కార్యక్రమం సందడిగా సాగింది. యూత్ సభ్యులు వచ్చిన భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పూజ అనంతరం పాల్గొన్న మహిళలకు ప్రసాదం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, యూత్ సభ్యుల తల్లిదండ్రులు, మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు!

**కిష్టాపూర్ పెద్ద చెరువు వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన**

**నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ఎస్సై రాములు సూచనలు**



**బీర్కూర్, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** కిష్టాపూర్ గ్రామంలో ఈనెల 23న బుధవారం నిర్వహించనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా బీర్కూర్ ఎస్సై రాములు ఆదివారం కిష్టాపూర్ గ్రామంలోని పెద్ద చెరువు ప్రాంతాన్ని సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్సై రాములు, చెరువు వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. చెరువు వద్ద నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్‌కు సూచించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనానికి వచ్చే భక్తులు పోలీసులకు సహకరించాలని ఎస్సై రాములు కోరారు. నిమజ్జన ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**డీజేలకు అనుమతి లేదు**

నిమజ్జన కార్యక్రమంలో డీజేలు, సౌండ్ బాక్సులకు ఎలాంటి అనుమతులు లేవని ఎస్సై రాములు స్పష్టం చేశారు. డీజేలకు బదులుగా బ్యాండ్ డప్పులతో కళాకారుల ద్వారా భజన కార్యక్రమాలు నిర్వహించుకుంటూ గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ మనెవ్వ గంగగౌండ, ఉప సర్పంచ్ కృష్ణ, మల్లుగౌండ, సంజు, సంజీవ్, శ్రీకాంత్, ఆత్మారామ్, రాజు, కృష్ణ, గోపాల్, రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్గుల్‌లో గణపతికి గంప గోవర్ధన్ ప్రత్యేక పూజలు

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే**



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పర్యటించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలోని పలు గణపతి మండపాలను ఆయన సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలు వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో గంప గోవర్ధన్ పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని గణపతిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. గంప గోవర్ధన్ గ్రామానికి చేరుకున్న సందర్భంగా గణపతి మండపాల నిర్వాహకులు, గ్రామ ఉపసర్పంచ్ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్వర్, గూడెం బాలరాజు తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అంతకుముందు గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి గంప గోవర్ధన్ పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామ ప్రజలతో మమేకమై స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపి గౌడ్, క్యాసం పల్లి అడపా శ్యామ్, కొత్త రాజు, కొట్టాలపల్లి శ్యామ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి స్వామి, కౌన్సిలర్ ఆఫీస్ లొల్లం శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు బలవంతరావు, పాత హనుమాన్లు, కృష్ణ, కొత్తింటి శ్రీనివాస్ రెడ్డి, నజీర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, గణపతి మండపాల నిర్వాహకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. భాస్కర్ మల్లేష్ గడ్డం జీవన్ రెడ్డి చిన్న భూమిరెడ్డి ఏసు స్వామి. ఆసిరిపతి మనోజ్ భాస్కర్ రాములు చాంద్ పాషా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## లింగంపేట్‌లో హత్య కేసును ఛేదించిన పోలీసులు.



**లింగంపేట్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 21.** లింగంపేట్ మండలం నాగారం శివారులో జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు హత్యకు ఉపయోగించిన ఇనుపరాడు ఒక సెల్ ఫోన్ కూడా స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం ఈ ఘటన జరగడానికి కారణం భూమి డబ్బుల విషయంలో ఏర్పడిన వివాదంతో ఈ ఘటనకు పాల్పడ్డట్టు తెలిపారు. ఈ దారుణానికి పాల్పడ్డ గుట్ట మీది సాయిలు అరెస్టు చేసినట్లు ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు . ఈ కేసును సమర్థవంతంగా ఛేదించడంలో కృషిచేసిన ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి లింగంపేట ఎస్సై పి దీపక్ కుమార్ మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ వై రాజేష్ చంద్ర అభినందించారు .

# ఉప్పర సంఘానికి సౌండ్ సిస్టం అందజేత

**- 8వ వార్డు కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్‌కు అభినందనలు**



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -21(ప్రజా జ్యోతి )** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ ముందుకు సాగుతున్నారు. వార్డులో ప్రజలకు ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయం అందిస్తానని ఇచ్చిన మాటకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి భావాన్ని పెంపొందించేందుకు ఉప్పర సంఘం ప్రతినిధులు సౌండ్ బాక్స్, యాంప్లిఫైయర్ అవసరమని కౌన్సిలర్‌ను కోరగా, వారి విజ్ఞప్తికి స్పందించిన సిద్ధి శ్రీధర్ సౌండ్ బాక్స్, యాంప్లిఫైయర్‌ను అందజేశారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడంతో పాటు యువత, కాలనీ ప్రజలు ఐక్యంగా కార్యక్రమాలను నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల కష్టాల్లో నేనున్నానంటూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా, సాధ్యమైనంత మేరకు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. వార్డులో ఆడపిల్ల పుట్టిన సందర్భం నుంచి వివాహం వరకు కుటుంబ సభ్యుడిగా భావిస్తూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. అవసరమైన కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తూ అన్నగా, కొడుకుగా తోడ్పాటును అందించడం అభినందనీయమని స్థానికులు అంటున్నారు. అదేవిధంగా వార్డులో ప్రమాదవశాత్తు ఏదైనా ఘటన జరిగినా వెంటనే స్పందిస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, తన పరిధిలో పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పండుగలు, సామాజిక కార్యక్రమాలకు సహకరిస్తూ వార్డులో అందరికీ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా సిద్ధి శ్రీధర్ కొనసాగుతున్నారని స్థానికులు అభినందిస్తున్నారు.

# ప్రజావాణికి రెండు దరఖాస్తులు

**ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తుల స్వీకరణ**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 21: ప్రజా జ్యోతి** కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రెండు దరఖాస్తులు వచ్చినట్లు కామారెడ్డి మండల ఎంపీడీవో హెప్సీబా రాణి తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం రెండు దరఖాస్తులు అందినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన రెండు దరఖాస్తులు ప్రజావాణిలో స్వీకరించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి తమకు ఉన్న సమస్యలు, అవసరాలను ప్రజలు దరఖాస్తుల రూపంలో అధికారులకు అందజేశారు. అందిన దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమస్యలు ఉంటే వాటిని ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఎంపీడీవో హెప్సీబా రాణి సూచించారు. మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలకు సంబంధించి అవసరమైన పత్రాలతో ప్రజావాణికి హాజరై దరఖాస్తులు సమర్పించాలని ఆమె కోరారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.

# భక్తులకు మహాన్నదానం..

ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

లాడేగావ్ రామ్ సేన గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

భారీగా తరలివచ్చిన భక్తులు.. భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న ఉత్సవాలు





**జుక్కల్, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** జుక్కల్ మండలంలోని లాడేగావ్ గ్రామంలో రామ్ సేన గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలి సభ్యులతో పాటు బేతివార్ రాజు-మమత దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు మహాన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి మున్నూరు కాపు ఆధ్వర్యంలోయాబై నాలుగు రకాల ప్రసాదాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామంలోని వివిధ వాడల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తులతో సందడిగా లాడేగావ్**

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లాడేగావ్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గణేష్ మండలి సభ్యులు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మహాన్నదాన కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని మండలి సభ్యులు తెలిపారు. ఉత్సవాలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మహాన్నదాన కార్యక్రమనికి స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మండలి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గణేష్ మండలి సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

--దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి

-- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు.సోమవారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియను జిల్లాల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటరు నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణకు సంబంధించి ఎన్నికల అధికారుల లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులపై అవసరమైన విచారణలను సకాలంలో పూర్తి చేయాలని, జారీ చేసిన నోటీసులు సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.కామారెడ్డి ఐడిఓసి కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, ఆర్డీవోలు, తహసీల్దార్ హిమబిందు, ఎలక్షన్ సెక్షన్ అధికారి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్గుల్‌లో గంప గోవర్ధన్ ప్రత్యేక పూజలు

వినాయకుడికి గంప గోవర్ధన్ ప్రత్యేక పూజలు

గర్గుల్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ.

. ఘనంగా అన్నదాన కార్యక్రమం

వినాయక మండపాల్లో సందడి చేసిన మాజీ ఎమ్మెల్యే..

పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు, గ్రామస్థులు





**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సోమవారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని పలు వినాయక మండపాలను సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గంప గోవర్ధన్ ఆయా వినాయక మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద ఉన్న నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్థులు ఆయనను కలుసుకుని స్వాగతం పలికారు.

**బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ**

గర్గుల్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా గంప గోవర్ధన్ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన కొద్దిసేపు మాట్లాడారు. గ్రామంలో పార్టీ కార్యక్రమాలు, ప్రజలకు సంబంధించిన అంశాలపై నాయకులతో చర్చించారు.

**ఘనంగా అన్నదాన కార్యక్రమం**

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని గంప గోవర్ధన్ ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

వినాయకుడి దర్శనం కోసం గ్రామంలోని వివిధ మండపాలకు భక్తులు తరలివస్తుండటంతో ఉత్సవ ప్రాంతాల్లో సందడి నెలకొంది. వినాయక నవరాత్రుల సందర్భంగా గ్రామంలోని యువత, వివిధ సంఘాల సభ్యులు, మండపాల నిర్వాహకులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నదానం, పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు**

గర్గుల్ గ్రామంలో ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. గణనాథుడికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా వినాయక మండపాలను సందర్శించి పూజలు నిర్వహిస్తున్నారు. యువత ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వినాయక నవరాత్రుల సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనడంతో చిన్నారులు, మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో మండపాలను సందర్శిస్తున్నారు. అన్నదాన కార్యక్రమంలో కూడా గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పలువురు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గూడెం బాలరాజ్, పాత హన్మాండ్లు, కొట్టూరి జగదీశ్వర్, గోపిగౌడ్, అనిల్ రెడ్డి, గుంటికాడి ప్రవీణ్, అడపా శ్యామ్, మనోజ్, జీవన్, మల్లేష్, శంకర్, రాములు, చందపాషా, సిద్ధం స్వామి శ్యామ్, లక్ష్మీనారాయణ, కమ్మరి శ్రీను, నర్సిములు, హరీష్ రెడ్డి, కొత్త రాజు, రవీందర్ రెడ్డి, గణేష్ గౌడ్, అభి, రాజు నాయక్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వినాయక మండపాల నిర్వాహకులు, యువజన సంఘాల సభ్యులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారూ

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాస ప్రక్రియను వేగవంతం చేయాలి

-- జిల్లాల వారీగా భూసేకరణ పురోగతిపై సమీక్ష




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం, పునర్వ్యవస్థీకరణ అంశాలపై సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి జిల్లాల వారీగా భూసేకరణ పురోగతిని సమీక్షించారు.ప్రాజెక్టుల వారీగా సేకరించాల్సిన భూమి,ఇప్పటికే పూర్తయిన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ కేసుల ప్రస్తుత స్థితిగతులపై జిల్లా కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ప్రాజెక్టుల కింద నిర్వాసిత కుటుంబాలకు చేపట్టాల్సిన పునరావాస, పునర్వ్యవస్థీకరణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు, పరిహారం చెల్లింపు, నిర్వాసిత కుటుంబాలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, ఇతర పునరావాస చర్యల పురోగతిని సమీక్షించారు.భూసేకరణతో పాటు నిర్వాసిత కుటుంబాల పునరావాస ప్రక్రియను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సమావేశంలో సూచించారు.సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం,అటవీ సంబంధిత అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజు, భూసేకరణ--పునరావాస కమిషనర్ శివకుమార్ నాయుడు, ఇంజినీర్-ఇన్-చీఫ్ రమేష్‌బాబు, నీటిపారుదల శాఖ సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అటవీ అధికారి సూరజ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, సెక్షన్ ఆఫీసర్ వరప్రసాద్, శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్ రవితేజ, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హెచ్ పి వి వ్యాక్సినేషన్ పై అవగాహన



**లింగంపేట్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 21** లింగంపేట్ మండలంలోని కేజీబీవీ హాస్టల్లో సోమవారం ఏఎన్ఎంలు కవిత నౌషిన్ , పాలవ్వ విద్యార్థులకు హెచ్ పి విపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల్లో వచ్చే సర్వైకల్ క్యాన్సర్కు ప్రధాన కారణమైన హెచ్ పి వి వైరస్ రకాలను టీకా సమర్థవంతంగా అడ్డుకుంటుందని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు హెచ్ పి వి టీకాలను కూడా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు వాసంతి ,ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు

# విద్యార్థులకు ఆధార్ సేవలు

-- ఎంఈఓ కే. శ్రీనివాస్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** విద్యార్థుల ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసేందుకు పోసానిపేట్ గ్రామం లో ఆధార్ సేవలు ప్రారంభించారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ప్రయోజనం కోసం, ఆధార్ వివరాలను సకాలంలో అప్‌డేట్ చేసేలా చూసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పోసానిపేట్ లో నిర్వహిస్తున్న సెంటర్ ను ఎంఈవో శ్రీనివాస్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె. శ్రీనివాస్,సి ఆర్ పి మహమూద్,స్కూల్ హెచ్ ఎం ప్రశాంత్, ఆధార్ సెంటర్ నిర్వాహకుడు బాలరాజ్ పాల్గొన్నారు.

## అవగాహనతోనే హెచ్ఐవి వ్యాప్తి నివారణ

-- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు కళాజాత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం కళాజాత బృందం ద్వారా నిర్వహించే అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అవగాహనతోనే హెచ్ఐవి వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. ప్రజలకు ముఖ్యమైన ఆరోగ్య అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించేందుకు కళాజాత, పల్లె సుద్దుల వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. హెచ్ఐవి వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపోహలు--వాస్తవాలు, హెచ్ఐవి పరీక్షలు, చికిత్స తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువతను ఈ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి, వారిలో హెచ్ఐవి నివారణపై చైతన్యం పెంపొందించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు ప్రతిరోజూ రెండు షోల చొప్పున కళాజాత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్ఓ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్, డిప్యూటీ డెమో వేణుగోపాల్, డీపీఎం సుధాకర్, ఐసీటీసీ కౌన్సిలర్ నాగరాజు, నందిని కళాజాత బృందం సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి రుణ సహాయంతో ఎలక్ట్రిక్ ఆటోల పంపిణీ



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాధి మెరుగుదల, స్వయం ఉపాధి కల్పనలో భాగంగా స్త్రీనిధి ద్వారా రుణ సహాయం అందించి కొనుగోలు చేసిన మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోలను బాన్సువాడ మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సోమవారం పంపిణీ చేశారు. స్త్రీనిధి ద్వారా ఒక్కో లబ్ధిదారునికి రూ.3 లక్షల చొప్పున ఇద్దరు లబ్ధిదారులకు మొత్తం రూ.6 లక్షల రుణ సహాయం అందించినట్లు అధికారులు తెలిపారు. లబ్ధిదారుల వివరాలు సాయి నందిని గ్రూప్ మాసన్‌పల్లి రజిత, భర్త శ్రీకాంత్ గౌడ్ దేశాయిపేట వివో సోమలింగేశ్వర గ్రూప్ బేపారి శోభ, భర్త మనోహర్ గాంధీ దేశాయిపేట విఓ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ అవసరాలకు అనుగుణంగా స్త్రీనిధి ద్వారా అందించే రుణ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం వివిధ రకాల రుణ సహాయ కార్యక్రమాలను అమలు చేస్తోంది. స్త్రీనిధి ద్వారా పొందిన రుణాలతో ఆదాయాన్ని సమకూర్చే ఉపాధి మార్గాలను ఎంచుకొని, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలి అని కలెక్టర్ తెలిపారు. ఎలక్ట్రిక్ ఆటోల ద్వారా లబ్ధిదారులు నిరంతర ఆదాయం పొందేలా కృషి చేయాలి. స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలి. అని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న రుణ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మరింత మంది మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి కార్యకలాపాల వైపు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, అదనపు డీఆర్‌డీఓ విజయలక్ష్మి, డిఆర్ఓ పాండు, స్త్రీనిధి ఆర్ఎంకిరణ్, స్త్రీనిధి మేనేజర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ (సీసీ), సంబంధిత అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తండాలో ప్రత్యేక మెడికల్ క్యాంప్



**లింగంపేట్,ప్రజా జ్యోతి సెప్టెంబర్ 21** లింగంపేట్ మండలంలోని ఎల్లమ్మ తాండ గ్రామంలో సోమవారం ఎంఎల్ హెచ్ పి వెంకటేష్ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దాని ద్వారా అనారోగ్య పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యానికి మంచిదని పేర్కొన్నారు. అలాగే ప్రజలు పోషకాహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఎలిజబెత్, సుజాత పాల్గొన్నారు

## డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన

-- ఏఈఓ రాకేష్ మినుకుల



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి గ్రామంలో కొనసాగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ మినుకుల పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే ప్రక్రియను నిర్ణీత సమయంలోగా త్వరితగతిన పూర్తి చేయాలని సర్వేయర్లకు సూచించారు. రైతులు తమ పంట పొలాల్లో అందుబాటులో ఉండి, సాగు చేస్తున్న పంటలకు సంబంధించిన పూర్తి వివరాలను సర్వేయర్లకు తెలియజేయాలని కోరారు.డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం జరుగుతుందని, రైతులు సర్వే సిబ్బందికి సహకరించాలని రాకేష్ మినుకుల సూచించారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి గ్రామ శివారు సర్వేయర్ కడెం భైరయ్య, దుమాల శ్రీకాంత్, రైతులు మహిపాల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 68 దరఖాస్తులు స్వీకరణ

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి దరఖాస్తులు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజావాణికి హాజరై తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. భూ సమస్యలు, రెవెన్యూ, పింఛన్లు, ఉపాధి, సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 68 దరఖాస్తులు ప్రజావాణిలో అందాయి. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, ఫిర్యాదుదారులకు సకాలంలో పరిష్కారం అందేలా చూడాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి, సీఈఓ చందర్, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, డీఆర్ఓ పాండు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీసభ్యులు

**వనపర్తి :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోగల రాజనగరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కుల వివక్షత కారణంగా స్కావెంజర్ను విధుల నుండి తొలగించిన విషయం గురించి కలెక్టర్ కి విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం యుపిఎస్ పాఠశాలలో స్కావెంజర్‌గా గత పది సంవత్సరాల జీతాలు లేకుండా కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న ఎస్సీ కులానికి చెందినటువంటి మహిళను ఎలాంటి కారణాలు లేకుండా కుల వివక్షత కారణంగా విధుల నుండి తొలగించడం జరిగింది. విద్యాశాఖకు సంబంధించిన అధికారులు త్వరగా విచారణ

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 19 ఫిర్యాదులు స్వీకరణ**

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**



**రాజన్న సిరిసిల్ల :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# సెప్టెంబర్ 26న ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

**కంబాలపల్లి పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లు.**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.**



**మహబూబాబాద్ :** జిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను సెప్టెంబర్ 26, 2026న కంబాలపల్లి చెరువు వద్ద ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని సహజ సౌందర్యం, చెరువులు, జలపాతాలు, చారిత్రక, ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక ప్రదేశాలను ప్రజలకు పరిచయం చేయడంతో పాటు, జిల్లాను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. కంబాలపల్లి చెరువుతో పాటు బయ్యారం చెరువు, గుంజేడు ముసలమ్మ దేవాలయం, కురవి వీరభద్రస్వామి దేవాలయం, బీముడి పాదం జలపాతం తదితర పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, సుందరీకరణ, సందర్శకులకు అనుకూలమైన వాతావరణం ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యాటక ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక కళలు, సంప్రదాయాలు మరియు జిల్లా సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, స్థానిక కళాకారులు, హస్తకళాకారులు, చిన్న వ్యాపారులు మరియు ఇతర వర్గాలకు ఆర్థిక అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.జిల్లా ప్రజలు, యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పర్యాటక రంగానికి చెందినవారు, అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. “మహబూబాబాద్ జిల్లా ప్రకృతి సౌందర్యం, చారిత్రక, ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక ప్రత్యేకతలను ప్రపంచానికి పరిచయం చేసి, పర్యాటక రంగం ద్వారా స్థానికంగా ఉపాధి మరియు ఆర్థిక అవకాశాలను పెంపొందించడమే లక్ష్యం” అని జిల్లా కలెక్టర్ తెలిపారు.తేదీ: 26 సెప్టెంబర్ 2026వేదిక: కంబాలపల్లి చెరువు, మహబూబాబాద్ జిల్లాకార్యక్రమం: ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లాలోని యువత, ప్రజలు, పర్యాటకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ సోమవారం ప్రకటనలో తెలిపారు.




### కృతి శెట్టికి పుట్టినరోజు కానుక..

## 'జనవరి 12 విడుదల'లో దీపుగా బేబమ్మ

కృతి శెట్టి పుట్టినరోజు సందర్భంగా 'జనవరి 12 విడుదల' చిత్రబృందం ఆమెకు ప్రత్యేక సర్‌ప్రైజ్ ఇచ్చింది. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సంక్రాంతి వినోదాత్మక చిత్రంలో కృతి శెట్టిని 'దీపు'గా పరిచయం చేస్తూ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కృతి శెట్టి సంప్రదాయ హాఫ్ శారీలో కనిపించారు. ఊదా, గులాబీ రంగులతో కూడిన దుస్తుల్లో ఆమె ఎంతో అందంగా దర్శనమిచ్చారు. చారిత్రక కట్టడం బ్యాక్ గ్రౌండ్‌లో కనిపిస్తుండగా.. చిరునవ్వుతో కృతి శెట్టి ఇచ్చిన పోజ్ పోస్టర్‌కు మరింత ఆకర్షణను తీసుకొచ్చింది. ఈ పోస్టర్ ద్వారా ఆమె పోషిస్తున్న పాత్ర చాలా సంప్రదాయబద్ధంగా ఉంటుందని క్లారిటీ వచ్చింది. 'జనవరి 12 విడుదల' చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. విభిన్నమైన టైటిల్‌తో ఇప్పటికే ఈ సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. 'బావ బామ్మర్ది సౌజన్యంతో' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్ కూడా సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇటీవల వెంకటేష్, కళ్యాణ్ రామ్‌లతో రూపొందించిన హాస్యభరితమైన వీడియో ద్వారా సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. వీరితో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కూడా సినిమాలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటింగ్, ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటున్నారు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ చిత్రాన్ని జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.



## 'ఆదర్శ కుటుంబం' నుంచి 'నారాయణమ్మ' ఫస్ట్ సింగిల్ అప్‌డేట్!

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం' సినిమా నుంచి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలోని మొదటి పాటైన 'నారాయణమ్మ' సాంగ్‌ను సెప్టెంబర్ 22న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ పాటపై ప్రేక్షకుల్లో మరియు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి, నివేతా థామస్, డింపుల్ హాయతి తదితరులు నటిస్తున్నారు. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ఈ మాస్ అండ్ ఎంటర్‌టైనింగ్ సాంగ్ ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదలవుతోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.



## 'ది పారడైజ్'కు సెన్సార్ షాక్.. 21 కట్స్‌తో 'ఏ' సర్టిఫికెట్, ఫైనల్ రన్‌టైమ్ ఇదే

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన అత్యంత ఆసక్తికరమైన చిత్రం 'ది పారడైజ్'. 'దసరా' తర్వాత ఈ ఇద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. రా అండ్ రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న వేళ సెన్సార్ ప్రక్రియకు సంబంధించిన తాజా సమాచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాకుండా సినిమాలోని పలు సన్నివేశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మొత్తం 21 మార్పులు, కట్స్ సూచించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సినిమాలోని కొన్ని హింసాత్మక సన్నివేశాలు, తీవ్ర అభ్యంతరకరమైన పదజాలం, హీరో పాత్ర చేతిపై కనిపించే వివాదాస్పద టాటూపై సెన్సార్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. సెన్సార్ సూచనల మేరకు చిత్రబృందం కొన్ని హింసాత్మక సన్నివేశాలను కుదించడంతో పాటు, కొన్ని సంభాషణలను మ్యూట్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే అవసరమైన హెచ్చరికలను కూడా సినిమాలో చేర్చినట్లు సమాచారం. ఈ మార్పుల అనంతరం 'ది పారడైజ్' తుది నిడివి 174 నిమిషాలుగా, అంటే 2 గంటల 54 నిమిషాలుగా ఖరారైంది. తొలుత ఈ సినిమా నిడివి 2 గంటల 49 నిమిషాలుగా ఉండేలా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రణాళిక రూపొందించారు. అయితే సెన్సార్ సూచించిన మార్పుల కారణంగా తుది నిడివిలో స్వల్ప మార్పు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక సెన్సార్ బోర్డు 21 కట్స్ సూచించినట్లు వస్తున్న వార్తలపై నాని అభిమానుల్లో చర్చ మొదలైంది. 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి చేస్తున్న చిత్రం కావడంతో 'ది పారడైజ్'పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా రా యాక్షన్, బలమైన కథాంశం, నాని పాత్ర ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయని చిత్రబృందం ఇప్పటికే చెప్పుకొచ్చింది. అణచివేతకు గురైన ఓ సమాజం తమ హక్కుల కోసం తిరుగుబాటు చేసే నేపథ్యంలో ఈ పీరియాడిక్ మాస్ డ్రామాను రూపొందించినట్లు సమాచారం. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. మరోవైపు ఎలాంటి అధికారిక ట్రైలర్ విడుదల చేయకుండానే టీజర్, పాటలతో సినిమాపై భారీ ఆసక్తిని పెంచడం 'ది పారడైజ్'కు ప్రత్యేక ఆకర్షణగా మారింది. నాని కెరీర్‌లోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం సహా పలు భాషల్లో ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## అనుమాన పక్షి రిలీజ్ ట్రైలర్.. కొత్త డేట్ ఇదే..!



రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ హీరో, హీరోయిన్లుగా వస్తోన్న కామెడీ ఎంటర్‌టైనర్ అనుమాన పక్షి. ఈ చిత్రానికి విమల్‌కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని చిలక ప్రొడక్షన్స్ పతాకంపై రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబరు 25న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓ ట్రైలర్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ను ఆకట్టుకుంది. తాజాగా ఈ మూవీ రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. మొదటి ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 18న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ట్రైలర్‌లో కొత్త తేదీని రివీల్ చేశారు. కాగా.. ఈ మూవీలో ప్రిన్స్, రాశి, అనన్య, చరిత్, బ్రహ్మాజీ, అజయ్ కీలక పాత్రల్లో నటించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967